PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

బుధవారం 08-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :36 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## మీరు సగం.. మేము సగం:

## విజయానికి ఇది ఒప్పందం!

**ఎన్నికల షెడ్యూల్: బిహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.**

**ఓట్ల లెక్కింపు: నవంబర్ 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది.**

**ఎన్నికల కోడ్: షెడ్యూలు ప్రకటించిన సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.**

**అసెంబ్లీ గడువు: ప్రస్తుత బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది.**

**ప్రధాన కూటములు: అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగఠ్‌బంధన్ మధ్య పోరు జరగనుంది.**



బిహార్ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చింది. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం అన్ని రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి.అధికార ఎన్డీయే కూటమి, విపక్ష మహాగఠ్‌బంధన్ సీట్ల పంపకాలపై ముమ్మరంగా చర్చలు జరుపుతున్నాయి. ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.
ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా , జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా , చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్‌జనశక్తి పార్టీ , ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ భాగం. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఎల్‌జేపీకి భాజపా 25 సీట్లు ఆఫర్ చేసింది. హెచ్‌ఏఎంకు ఏడు, ఆర్‌ఎల్‌ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా పాసవాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఆయన వాటాకు వెళ్లే స్థానాల సంఖ్య పెరిగితే, మాంఝీ-కుశ్వాహాకు కేటాయించే సీట్ల సంఖ్యలో కోత పడే అవకాశం ఉంది. అదే జరిగితే వారికి రాజ్యసభ, ఎమ్మెల్సీ సీట్లు ఆఫర్ చేసి బుజ్జగించనున్నట్లు సమాచారం.
పుడు మోదీ ప్రశంసలు.. ఇప్పుడు 'టికెట్' వార్తలు: ఎన్నికల్లో పోటీపై గాయని స్పందన ఇదిలాఉంటే.. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి . అదే నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. షెడ్యూలును ప్రకటించడంతో ఎన్నికల కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వచ్చింది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. కులాల దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో పాటు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (సర్), నిరుద్యోగం, వలసలు ప్రధానాంశాలుగా ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఎన్నికల అంశంగా నిలవనుంది. ఎన్డీఏ, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్‌ల (ఇండియా కూటమి) మధ్య హోరాహోరీగా పోరు సాగే అవకాశముంది.

## కరూర్ తొక్కిసలాట..

### బాధిత కుటుంబాలకు విజయ్ వీడియో కాల్



టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో మృతుల కుటుంబాలతో మంగళవారం విజయ్ వీడియోకాల్‌లో మాట్లాడారు. వారిని ఓదార్చిన ఆయన.. త్వరలో కరూర్‌లో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

### కరూర్ తొక్కిసలాట..

బాధిత కుటుంబాలకు విజయ్ వీడియో కాల్



టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో మృతుల కుటుంబాలతో మంగళవారం విజయ్ వీడియోకాల్‌లో మాట్లాడారు. వారిని ఓదార్చిన ఆయన.. త్వరలో కరూర్‌లో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి .

### అప్పుడు మోదీ ప్రశంసలు.. ఇప్పుడు 'టికెట్' వార్తలు: ఎన్నికల్లో పోటీపై గాయని స్పందన



## అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను: మంత్రి పొన్నం



హైదరాబాద్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. "పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం" అని అన్నారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం తనకు రాదంటూ అడ్లూరి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నానని.. ఇప్పటికీ మారకపోతే తర్వాత జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని అడ్లూరి వ్యాఖ్యానించారు.

## బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

### మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష | అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ



బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది.

### ఎర్రగడ్డలో అపార్ట్‌మెంట్ వాసుల ఆందోళన



హైదరాబాద్: నగరంలోని ఎర్రగడ్డలో పలువురు అపార్ట్‌మెంట్ వాసులు ఆందోళన చేపట్టారు. బ్రిగేడ్ సీటాడెల్ అపార్ట్‌మెంట్ వెనుకవైపు శ్మశాన వాటిక కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ అక్కడి అపార్ట్‌మెంట్ వాసులు నిరసన తెలిపారు. వారికి మద్దతుగా భాజపా ఎంపీ రఘునందన్‌రావు అక్కడికి చేరుకున్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలోకి రఘునందన్, భాజపా నేతలు వెళ్లకుండా పోలీసులు వారిని అడ్డుకున్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు




### ఎన్డీఎస్ఏ నివేదిక మేరకే మేడిగడ్డ మరమ్మతులు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్: తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



### గెలిపించాక పార్టీ మారితే తుక్కుతుక్కు చేస్తాం.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరికలు

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో లేను:

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో తాను లేనని మాజీ మేయర్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్ తెలిపారు

### కాళేశ్వరం కమిషన్ నివేదికపై పిటిషన్లపై విచారణ వాయిదా

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ నివేదికపై దాఖలైన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు నవంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలుకు రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎస్.కె. జోషి, స్మితా సబర్వాల్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మధ్యంతర ఉత్తర్వులను నవంబర్ 12 వరకు పొడిగించింది.



# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

**– కనువిప్పు కళాబృందం ప్రదర్శనలో చేర్యాల ఎస్ఐ నవీన్**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్6 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ తాడురు గ్రామంలో పోలీస్ కనువిప్పు కళాబృందం మరియు సాంస్కృతిక సారధి బృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేర్యాల మండల ఎస్ఐ నవీన్ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని నియంత్రించాలని నేటి యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని పల్లెల్లో పట్టణాల్లో విస్తరిస్తున్న గంజాయి మత్తును నియంత్రించాలని మరియు మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు,గ్రామాలలో గల్లీలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్



చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగములో ముంచవద్దని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట పోలీస్ కళాబృందం,బాలు,రాజు, తిరుమల,సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,డప్పు పిన్నింటి ఉదయ్ పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 నియామకాల్లో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలు తప్పనిసరిగా అమలు చేయాలి

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**



ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేసినా... వారికి ఆ ఉద్యోగాలపై ఎలాంటి హక్కులేదని సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది అంటే ఈ మొత్తం ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసిందో సుప్రీం కోర్టు ఎత్తిచూపినట్టే గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల వివాదం న్యాయ స్థానాల్లో తేలేవరకు అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను తొందరపడి డిస్పోజ్ చేయొద్దుతెలంగాణ ప్రభుత్వం గ్రూప్ -1 నోటిఫికేషన్ నుంచి ఫలితాల ప్రకటన వరకు అనేక తప్పులు చేసింది.. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను తుంగలో తొక్కింది న్యాయస్థానాలు తుది తీర్పు ఇచ్చేలోపు ప్రభుత్వం అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను డిస్పోజ్ చేస్తే నిరుద్యోగులతో కలిసి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను స్తంభింప చేస్తామని హెచ్చరిస్తున్నాం

# స్థానిక ఎన్నికల్లోరేషన్ డీలర్లు అర్హులే

**మే కార్తీకదీపం అక్టోబర్ 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**




స్థానిక ఎన్నికల ప్రక్రియ స్పీడ్ కావడం జరిగినది. సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల అర్హతలు నామినేషన్, డిపాజిట్, వ్యయ పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం గైడ్ లైన్స్ ఇవ్వడం జరిగినది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయవచ్చు అని తెలియజేయడం జరిగినది.

# ఢిల్లీలో జరిగే జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సుకు ఎంపిక జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (NALSA) ఆధ్వర్యంలో నవంబర్ 8, 9 వ తేదీలలో న్యూ ఢిల్లీ లో నిర్వహించబడనున్న "న్యాయ సహాయ డెలివరీ మెకానిజాన్ని బలోపేతం చేయడం" అంశంపై జాతీయ సదస్సు లో పాల్గొనుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఇద్దరు న్యాయవాదులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలిపారు..ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ గారు



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ప్యానల్ అడ్వకేట్స్ మరియు పారాలీగల్ వాలంటీర్ల నుంచి ఇద్దరు చొప్పున ప్రతినిధుల పేర్లు కోరడం జరిగిందని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.పి.నీరజ గారి సూచనతో మన జిల్లా నుంచి కూడా ప్రతి విభాగంలో ఇద్దరి పేర్లు మరియు వారి పనితీరును పంపించడం జరిగిందని అందులో నుండి శ్రీమతి.ఈ.జ్యోతి, (అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్), శ్రీమతి.ఆర్.అరుణ (ప్యానెల్ అడ్వకేట్) ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన న్యాయవాదులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు..

# డీఎస్పీకి ఘన సన్మానం

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



ఐఏఎస్ కావడమే నా జీవిత లక్ష్యం అని గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన సుమశ్రీ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆమె నివాసంలో దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో ఘనముగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు ఘనంగా సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నన్ను ప్రోత్సహించిన నా కుటుంబానికి రుణపడి ఎల్లవేళలా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిక్కీ నిర్వాహకులు సోమశేఖర్, దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్, ఆత్మకూర్, అమరచింత ఉమ్మడి మండలల అధ్యక్షులు మైపాల్, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ BR గవాయ్ పై దాడికి యత్నించడాన్ని ఖండిస్తున్నాం....

**– దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని అసభ్యంగా దుషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు తెలంగాణ దళిత పరిరక్షణ సమితి దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో జరిగిన సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది... ఈ సందర్భంగా చుంచు రమేష్ మాదిగ msp జిల్లా అధికార ప్రతినిధి వీంట జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ మాదిగ Tdps రాష్ట్ర అధ్యక్షులు సంపతి సందీప్ మాట్లాడుతూ.. జస్టిస్ బిఆర్ గవాయ్ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టుతున్న న్యాయకోవిదుడు.సామాజిక న్యాయానికి ఊపిరి పోస్తున్న మరియు మద్దతుగా నిలుస్తున్న మేధావి.. గవాయ్ గారు.ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ ఉండడం ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నారు..భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతి పౌరుడి మనసును కలచివేస్తున్న పరిణామం ఇది. సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మతోన్మాద శక్తులు చేస్తున్న అసభ్య దాడులు, వ్యక్తిగత విమర్శలును తీవ్రంగా ఖండిస్తోంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై ఆర్ ఎస్ ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని ఇది పథకం ప్రకారం చేసిన దాడి అని భారతదేశపు రాజ్యాంగం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా తీర్పులు ఇచ్చారు. ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం, దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం, న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా మేము భావిస్తున్నాము. ఈ దాడి నిదర్శనం అన్నారు. జస్టిస్ గవాయి పై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది



కాదన్నారు. అది ప్లాన్ ప్రకారం మతోన్మాద ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులన్నారు. సీజే ఐ పై దాడిని ఖండిస్తూ తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని అతనిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని.. దేశ ప్రజల మెదడులో విద్వేషాలను మతోన్మాద విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని నాయకులు కోరారు...అదేవిధంగా దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని అసభ్యంగా దుషించిన పొన్నం ప్రభాకర్ 24 గంటల్లోనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో Tdps జిల్లా అధ్యక్షులు నగేష్. జింక యాదగిరి vhps బయ్యారం యాదగిరి గుడికందుల నరేష్ మాజీ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు లింగాల బాబు మాదిగ ఎంట సందులపురం ప్రసాద్ బి ఎస్ పి టౌన్ అధ్యక్షులు కొండపాక మండల (Tdps)అధ్యక్షులు దొబ్బెట అజయ్ గాజుల నాని బిజెఆర్ జిల్లా నాయకులు రజనీకాంత్ మాదిగ, బాలరాజు మాదిగటీడీపీస్ Mrps నాయకులు..డబ్బేటా కనకయ్య,పరశు రాముల మాదిగ, స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మి మొక్కను నాటిన గజ్వేలి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 7 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



దౌలాపూర్ గ్రామంలోని దుర్గామాత దేవస్థాన పరిధిలో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో జమ్మి మొక్కను నాటిన గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గుడి గుడికి జమ్మి చెట్టు కార్యక్రమం లో భాగంగా జమ్మి మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. జమ్మి చెట్టు మన హిందూ సంప్రదాయం లో అత్యంత పవిత్రమైన చెట్టు అని అంతరించి పోతున్న చెట్లను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, పండితులు పాల్గొన్నారు.

# అక్టోబరు 20న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

**తిరుమల:అక్టోబర్ 07**

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది.ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో



గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది.కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు**

దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

# శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని,మంగళవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ు ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు."కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారు, మహాపురుషులవుతారు ు దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం" అని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ రమేష్, ఏ. ఓ పద్మ,జిల్లా పోలీసు అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బాచుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి సురేష్ కుమార్

మేకార్తి దినపత్రిక



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన బాలనగర్ జోనల్ డిసిపి కె. సురేష్ కుమార్, ఐపీఎస్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్శనలో, వారు పోలీస్ స్టేషన్ ప్రాంగణం, ప్రభుత్వ ఆస్తులు, నేర ఆస్తులు, స్టేషన్ రికార్డులు ,కేసు ఫైళ్లను పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్టేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్ ను డిసిపి సురేష్ కుమార్ అడిగి స్టేషన్ యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు పిటిషనర్లతో సంభాషించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. కుటుంబ కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది మరియు స్టేషన్ సిబ్బందితో కూడా సంభాషించి వారి సంక్షేమం మరియు భత్యాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఏసీపి రవి కిరణ్ రెడ్డి బాచుపల్లి స్టేషన్ ఆఫీసర్ సతీష్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పొట్టోల్ల దాసు
- మర్కుక్ మండల అధ్యక్షులు డైరెక్టర్ పరశురాం

మేకార్తి దినపత్రిక



జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి చేసిన మతోన్మాది పై కఠిన చర్యలు తీసుకోవాలని మర్కక్ మండలంలోని ఎర్రవల్లి అంబేద్కర్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పొట్టోల్ల దాసు, మర్కుక్ మండల అధ్యక్షులు డైరెక్టర్ పరశురాం లు మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేయడం భారత రాజ్యాంగంపై దాడి చేయడమేనని అన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ రాకుండా ఆ లాయర్ పై బార్ కౌన్సిల్ నుండి తొలగించాలని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆవుల కాడి పరుశురాం, గీసు మల్లేశం, పొట్టొల్ల పౌలు, డి జె శివ, బాంకురు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ద్వారా ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన : మున్సిపల్ కమిషనర్

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పూరపాలక పరిధిలోని ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు, ఆఫీసుకు వచ్చి లెటర్ వ్రాసి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేదని, ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక ఫోన్ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు అశ్వారావుపేట కమిషనర్ నాగరాజు తెలిపారు. ప్రజలు తమ పారిశుధ్యం, త్రాగునీరు, వీధిలైట్ల సమస్యలను 6309318378 ఫోన్ నెంబర్ కు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. నమోదు చేసుకున్న ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# కోతుల సమస్యను తీర్చిన వారికే మద్దతిద్దాం

- ఎన్నికల లోపు కార్యాచరణ చేపట్టాలి
- గ్రామ యువకుడు వీరగాని ఉమేష్

దంతాలపల్లి,అక్టోబర్ 7 : మేకార్తి దినపత్రిక



స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధం అవుతున్న ఆశావాహులు కోతుల సమస్యను పరిష్కరించాలని గ్రామ యువకుడు వీరగాని ఉమేష్ మంగళవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కుమ్మరికుంట్ల గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని,కోతుల వల్ల మన గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంటలకు నష్టం, పిల్లల భద్రత, ఇంటి వద్ద గందరగోళం ఏర్పడుతుంది.ఈ నేపథ్యంలో రాబోయే సర్పంచ్,ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ సమస్యపై తగిన హామీ గ్రామస్థులకు ఇవ్వాలని,హామీని ఎన్నిక లోపు నెరవేర్చిన అభ్యర్థులకు గ్రామస్థులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు.గ్రామ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగు. అందరూ ఈ విషయాన్ని గమనించి, సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్న అభ్యర్థులను ఎన్నుకోవాలని,పార్టీలకు అతీతంగా అందరు గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం. హరిత
- వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష
- భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

మేకార్తి దినపత్రిక
సెప్టెంబర్ వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ & బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.వచ్చే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

### భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం ,నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో ఆర్&బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్&బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కుతున్న జనం

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ప్రశాంత్ నగర్ లో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు కోసం తండ్లాట అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఆందోళనకు దిగిన ప్రశాంత్ నగర్ గ్రామస్తులు మన్ననూరు వద్ద శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులు. భారీగా నిలిచిపోయిన వాహనాలు ట్రాఫిక్ జామ్ నీళ్ల కోసం ధర్నాకు దిగిన వారిని అడ్డుకుంటున్న పోలీసులు పండుగ పూట సైతం నీళ్లు లేక అవస్థలు పడ్డామంటున్న మహిళలు తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామంటున్న గ్రామస్తులు ఓట్ల కోసం ఇంటింటికి తిరుగుతారు ఇప్పుడు ఎవరు రావట్లేదు అంటున్న గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ప్రజలు పోలీసులతో వాగ్వాదానికి దిగిన మహిళలు మాకు తాగునీటి సమస్య మీరు పరిష్కరిస్తారా అంటూ పోలీసులను నిలదీస్తున్న మహిళలు

# కడవేరుగు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 7
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.




కడవేరుగు గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.వైద్య శిభిరానికి 43మంది హాజరు కాగావారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అందులో 12మందికి కంటి ఆపరేషన్ అవసరం అని గుర్తించిన వైద్యులు తక్షణమే ఒకరికి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేససి ఇంటి వద్దకు సురక్షితంగా చేర్చారు.మిగతా వారికి దశల వారిగా ఆపరేషన్ చేయబడును.ఇట్టి కంటి వైద్య శిభిరానికి వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి వైద్య శిభిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేషెంట్ పేరు కొమ్మట రాజయ్య గ్రామం చిప్పలపల్లి



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్
ముస్తాబాద్

జిల్లా రాజన్న సిరిసిల్ల అనారోగ్యం కారణంగా కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ లో చూపించడం జరిగింది పరిస్థితి కొంచెం సీరియస్ గా ఉంది లివర్, కిడ్నీలు బాగా డ్యామేజ్ అయినయి అని చెప్పినారు మంచిగా అవుతాడు కాని ట్రీట్మెంట్ కు చాలా ఖర్చు అవుతాదని చెప్తున్నారు మేము ముగ్గురు ఆడపిల్లలము మా నాన్న రోజువారీ పనిచేసుకుంటూ మమ్మల్ని పోషిస్తూ చదివిస్తున్నాడు అలాంటి మా నాన్న ఇలాంటి పరిస్థితిలో ఉన్నాడు దయచేసి మా నాన్న వైద్య ఖర్చులకు మీకు తోచిన ఆర్థిక సహాయం ఈ కింది ఫోన్ నంబర్ కు 7095254882 పంపించి మా నాన్నను బ్రతికించగలరని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాము

# పార్థివ దేహానికి నివాళులు



మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 7
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్ .

జనగామ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్న ముత్తిరెడ్డి కృష్ణా రెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని, వారి పార్థీవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియలలో పాల్గొన్న జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజయేందర్, చేర్యాల మండల అధ్యక్షులు మల్లేశం, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఇన్నారెడ్డి, మరియు జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట లో మహిళా పై హత్యాయత్నం వ్యక్తికి దేహశుద్ధి



మేకార్తీ దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్

ఎల్లారెడ్డిపేట మం. కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో మహిళలపై హత్యాయత్నం జరిగింది. దుండగులు చంపేందుకు ప్రయత్నించగా బాధితురాలు గీత ప్రతిఘటించి కేకలు అరుపులు వేయడంతో స్థానికులు నిందితుల్లో ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. కాగా, గీత ఇంట్లో ఒంటరిగా చూసి ఉన్న సమయంలో సిరిసిల్ల కు చెందిన దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఆమెతో ఒకరు మాట్లాడుతుండగా, మరొకరు గొంతు నులిమి పట్టుకున్నారు. మిగతా విషయాలు తెలవలసి ఉంది.

# చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి నిరసనగా రాజ్యాంగం పై దాడి అని ఖండించిన... కెవిపిఎస్

- గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన
- జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు
- కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు పొట్టొల్ల దాసు

**గజ్వేల్ అక్టోబర్ 7 మేకార్తి దినపత్రిక**

సిజెఐ పై దాడిని ఖండించడాని కి మాటలు సరిపోవని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ అన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు పొట్టొల్ల దాసు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ పైనే దాడి కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అని, తీవ్రమైన ఆగ్రహం, బాధతో గవాయీ కి సంఘీభావంగా దేశమంతా నిలవాలని కోరారు. సనాతన ధర్మం దాడి బుద్ధిహీనుల చర్య అని సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. స్వతంత్ర న్యాయవ్యవస్థపై బహిరంగ దాడి జరిగిందని అన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత, న్యాయ సమీక్ష శక్తి, లౌకికవాద భావనపై కొన్ని వర్గాల నుండి వ్యవస్థీకృతమైన, దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు. ఇది దేశ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేస్తుందని, దేశంలో "నాథురామ్ మనసు" పథాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇది న్యాయ వ్యవస్థపైనే కాకుండా రాజ్యాంగంపై కూడా జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడు, తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ఖండిస్తూ నిరసనలు తెలపాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సనాతన ధర్మం పేరుతో మనుధర్మం పేరుతో దాడులు హత్యలు దౌర్జన్యాలు అన్ని వర్గాల ప్రజలపై మేధావులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడి




చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పై, న్యాయవ్యవస్థపై బీజేపీ ఆర్ ఎస్ ఎస్ చేస్తున్న కుట్రల లో భాగమే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు పరశురాములు నాయకులు గీసు మల్లేశం, కుంట బాలచంద్రం, ఈటమైన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జడ్జి బి.ఆర్. గవాయి పై దాడి చేసిన మతోన్మాదిని కఠినంగా శిక్షించాలి ..

- సనాతనం ముసుగులో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ఆర్ఎస్ఎస్ ను బహిష్కరించాలి..
- కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్

**చేర్యాల్ అక్టోబర్ 7 మేకార్తి దినపత్రిక**

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై మతోన్మాద లాయర్ చేసిన దాడి యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనికి నిరసనగా చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో ప్రజాస్వామ్య వాదుల తో కలిసి కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపడం జరిగింది. అదేవిధంగా చేర్యాల పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం రమేష్ మాట్లాడుతూ ఈ దాడి



ఒక వ్యక్తిపై కాదని భారత దేశం యొక్క ప్రామాణికం భారత రాజ్యాంగం పై దాడి అని ప్రపంచ దేశాల ముందు ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని కించపరిచే చర్య అన్నారు. సనాతన ధర్మం ముసుగులో రాజ్యాంగ న్యాయ వ్యవస్థపై చేసిన దాడి దేశ విద్రోహ చర్య అని ,ఒక మతాన్ని ప్రాతిపదికగా తీసుకొని దేశం యొక్క రాజ్యాంగాన్ని అగౌరవపరచడం దేశభక్తి ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ.. రాజకీయ లబ్ధి పొందుతున్న ఆర్ఎస్ఎస్ సంస్థని స్వయంగా దేశ ప్రధాని స్వాతంత్ర సంబరాల్లో భాగంగా ఎర్రకోట సాక్షిగా జెండా ఎగరవేసి స్వాతంత్రోద్యమానికి ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ పాలకులకు తొత్తులుగా పనిచేసినటువంటి ఆర్ఎస్ఎస్ ని కొనియాడడం సిగ్గుచేటని అన్నారు.ఇదే సందర్భంలో తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పోరాడింది అని స్వయంగా దేశ ప్రధాని అబద్ధాలు చెప్పడం సరికాదని అన్నారు. ఈ ధోరణి రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమని పరోక్షంగా మతోన్మాదులకు స్వేచ్ఛని మద్దతును ఇవ్వడమేనని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధమైన అత్యున్నత పదవిలో ఉండి కేవలం ఒక మతోన్మాద సంస్థకి మద్దతుగా మాట్లాడడం సరికాదని అన్నారు. బి.ఆర్. గవాయి పై పథకం ప్రకారం ఆర్ఎస్ఎస్ ఉన్మాదులు దాడి చేస్తున్నారని కొద్ది రోజుల క్రితం సిద్దిపేట జిల్లాలోని ఇద్దరు లాయర్లు సుప్రీంకోర్టు జడ్జి గారిని కుక్కతో పోల్చడం, నిన్న భౌతిక దాడికి పాల్పడటం ఆర్ఎస్ఎస్ ఉన్మాదుల యొక్క ఎజెండాని తెలియజేస్తున్నాయని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడైన కారణంతోనే మరియు రాజ్యాంగ స్ఫూర్తికి మతాలు అతీతం కాదని చెప్పడం మూలంగానే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు దేశ భద్రతకు , ఔన్నత్యానికి భంగం కలిగించిన కారణంగా బి ఎన్ ఎస్ సెక్షన్ 152 ప్రకారం దోషిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో వ్యా.కా.స మండల కార్యదర్శి బోయిని మల్లేశం, ప్రజా, సామాజిక సంఘాల నాయకులు, అలీం, కనకవ్వ, రమేష్, తిరుపతి, రాజు , భాను, ప్రజాస్వామ్యవాదులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి భారత రాజ్యంగం మీద దాడియే

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం

**గజ్వేల్ అక్టోబర్ 7 మేకార్తి దినపత్రిక**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ బిఆర్ గవాయ్ పైన జరిగిన దాడికి కి నిరసనగా దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నందు వక్తలు దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ జస్టీస్ గవాయ్ పైన అర్ ఎస్ ఎస్, బిజెపి,బజరంగ్ దళ్ బావజాలం కలిగిన రాకెష్ కిషోర్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని దళిత,ప్రజా సంఘాల పక్షాన తీవ్రంగా ఖండించారు. కుల దురహంకారం, మత అసహనము నేడు దేశమంతటా రాజ్యమేలుతున్నాయి అన్నారు. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి అన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నది అని అన్నారు.సిజెఐ పై దాడికి ప్రయత్నించిన అడ్వకేట్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించి, భవిష్యత్తు లో ఈలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకొవలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి దళిత సంఘాల రాష్ట్ర కార్యదర్శి చిప్పల



యాదగిరి అధ్యక్షత వహించగా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,దళిత ఉద్యోగుల ఐఖ్య వేదిక నాయకులు పంబాల ఏల్లయ్య,సత్యబారయణ,మాజీ జెడ్ పి టి సి రిమ్మనగూడ ఏల్లయ్య,బార్ అసోసెషన్ ఉపాద్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏల్లయ్య,సినియర్ దళిత నాయకులు మన్నె కృష్ణ,సిపిఐ పట్టణ అధ్యక్షులు రాజేశం,ముస్లీం మైనార్టీ నాయకులు ఖాశీం,ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు గడ్డం వెంకటేశ్,దళిత జర్నలిస్ట్ పుట్ట రాజు,ఉపాద్యాయులు రాజేశం,నాగభూషణం, డిబిఎఫ్ మండల అధ్యక్షులు చంద్రం,బయ్యారం శ్రీను,నాయకులు కుమార్,ఐలయ్య,హృదయరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందెముల స్థావరంపై : పోలీసుల దాడి



**మేకార్తి దినపత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పోకల బజారులోని కోడిపందెముల స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై యయాతి రాజు తన సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీలో రూ.10600/- నగదు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, గాయపడిన రెండు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, మరి కొందరు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి నిరసనగా రాజ్యాంగం పై దాడి అని ఖండించిన... కెవిపిఎస్

- గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన
- జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు
- పుట్టోల్ల దాసు కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు

**గజ్వేల్ అక్టోబర్ 7 మేకార్తి దినపత్రిక**

సిజెఐ పై దాడిని ఖండించడాని కి మాటలు సరిపోవని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ అన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు పొట్టొల్ల దాసు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ పైనే దాడి కాదు,






రాజ్యాంగంపై జరిగిన దాడి అని, తీవ్రమైన ఆగ్రహం, బాధతో గవాయీ కి సంఘీభావంగా దేశమంతా నిలవాలని కోరారు. సనాతన ధర్మం దాడి బుద్ధిహీనుల చర్య అని సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. స్వతంత్ర న్యాయవ్యవస్థపై బహిరంగ దాడి జరిగిందని అన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత, న్యాయ సమీక్ష శక్తి, లౌకికవాద భావనపై కొన్ని వర్గాల నుండి వ్యవస్థీకృతమైన, దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు. ఇది దేశ మనస్సాక్షిని దిగ్భ్రాంతికి గురిచేస్తుందని, దేశంలో "నాథురామ్ మనసు" పథాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇది న్యాయ వ్యవస్థపైనే కాకుండా రాజ్యాంగంపై కూడా జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడు, తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ఖండిస్తూ నిరసనలు తెలపాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సనాతన ధర్మం పేరుతో మనుధర్మం పేరుతో దాడులు హత్యలు దౌర్జన్యాలు అన్ని వర్గాల ప్రజలపై మేధావులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పై, న్యాయవ్యవస్థపై బీజేపీ ఆర్ ఎస్ ఎస్ చేస్తున్న కుట్రల లో భాగమే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు పరశురాములు నాయకులు గీసు మల్లేశం, కుంట బాలచంద్రం, ఈటమైన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత...వి. జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి , అక్టోబర్ 07: మేకార్తి దినపత్రిక**



రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని శ్రీ కృష్ణ యూత్ ప్రజల ప్రాణ భద్రత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అన్నారు శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మంగళవారం రోజున శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం మల్కంచెరువు వద్ద రోడ్డు భద్రతపై ప్రజా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామ రామ్మోహన్ రెడ్డి టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ చైర్మన్, అధికార ప్రతినిధి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,రంగారెడ్డి జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ , రోహిత్ గౌడ్,ట్రాఫిక్ డీసీపీ మాధాపూర్,ఏసీపీ మాధాపూర్,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు భారత్ గౌడ్ ,డీసీసీ సెక్రటరీ కె. సురేష్ గౌడ్ , శశాంక్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రాణభద్రత కోసం హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలనీ, రోడ్డు భద్రత చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా సామాజిక క్రమశిక్షణకు ప్రతీక అని తెలిపారు.

# కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన : ఎమ్మెల్యే జారే

**మేకార్తి దినపత్రిక**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామం లోఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లి క్యాంప్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన పోరాటం అణగారిన వర్గాల స్వయంపాలన స్వాభిమానం కోసం సాగిన చరిత్రాత్మక ఉద్యమమని ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటికీ తరానికి స్ఫూర్తి అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి కేవలం సంస్మరణ దినం కాకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణకు పునరంకితం కావాల్సిన రోజుగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాల సాధనలో భాగంగా ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక గిరిజనులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

